


# బహుమతి

## రేగులపాటి కిషన్‌రావు

సాయంత్రం ఐదుగంటలు కావస్తోంది. మా మనుమరాలు కీర్తన వాళ్ళ అమ్మమ్మతో ఆటోలో ఇప్పుడే చినజీయర్ స్వామి ప్రసంగం వినడానికి జాతర గ్రౌండుకు వెళ్ళింది. వాళ్ళిద్దరు రెండు రోజుల నుండి అలా వెళ్తూనే వున్నారు.

నేను ఒక్కడినే ముందుగదిలో వాలు కుర్చీలో కూర్చుండి, మా మనుమరాలు డ్రాయింగ్ నోట్ బుక్‌లో ఆమె గీసిన వివిధ చిత్రాలుచూస్తున్నాను. ఆమెకు చిత్రకళ అంటే ప్రాణం. పారమిత హైస్కూల్లో తొమ్మిదవ తరగతి చదువుతోంది.

మా కూతురు వాళ్ళ ఇల్లు మా ఇంటికి పడమటి దిక్కున పది ఇళ్ళ తర్వాతనే ఉంది. మా అల్లుడు డిగ్రీ కాలేజీలో కెమిస్ట్రీ లెక్చరర్. మా కూతురు దక్కన్ గ్రామీణ బ్యాంకులో క్యాషియర్‌గా పనిచేస్తున్నది.

మాకు ఇద్దరు మనుమలు. కవలపిల్లలు. వాళ్ళిద్దరూ ఇంటర్మీడియట్ ఫస్టియర్‌లోవున్నారు. వీళ్ళకు ఆటలంటే ఇష్టం. వాళ్ళ చెల్లెలుకు చిత్రకళ ఇష్టమని చెప్పాను కదా! ఆమె ఆరవ తరగతి నుండి ఇప్పటిరకు గీసిన అనేక చిత్రాలు గల నోటుబుక్ అది. నేను వరుసగా చిత్రాలు చూస్తున్నాను.

కాకి, నెమలి, పిచ్చుక, పావురం, గద్ద మొదలగు పక్షులు చెట్టు కొమ్మలమీద కూర్చున్నట్టు, పాలపిట్ట, వడ్రంగి పిట్ట ఆకసంలోకి ఎగిరిపోతున్నట్టు గీసిన చిత్రాలు.

కుందేలు, గుర్రం, ఆవు, ఏనుగు, చిరుతపులి, సింహం, కోతి, మేక, ఒంటె, జిరాఫీ మొదలగు జంతువులు, క్రూరమృగాలు వరుసగా పేజీలలో నిండి వున్నాయి. కొండల వరుసలు, కొండలపై నుండి పారుతున్న సెలయేళ్ళు, సరస్సులో తామరలు, బాతులు విహరించడం, ఈదుతున్న చేపలు.

కొన్ని పండ్ల చెట్లు, కొన్ని పూలచెట్లు, కొన్ని రకాల డిజైన్లు, కొందరు సీనియర్ చిత్రకారులు, పత్రికలలో కథలకు గీసిన చిత్రాలను చూస్తూ గీసిన చిత్రాలు. ఇవి అనుకరణ చిత్రాలు. ఇవి కొన్ని పేజీలలో విస్తరించి వున్నాయి.

బాపు, చంద్ర, బాలి, శ్రీధర్, జయదేవ్, చైతన్య, శేఖర్,జిష్ణు, ఉదయ భాస్కర్, రాజ్, సముద్రాల మొదలగు ప్రముఖ చిత్రకారులు గీసిన చిత్రాలను చూసి గీసినవి. ఈ చిత్రాలు మూల చిత్రకారులు గీసిన స్థాయిలో కాకపోయినా బాగానే గీసిందని చెప్పవచ్చు. ఎందుకంటే నాలుగేళ్ళనుండే ఆమె చిత్రకళ సాధన చేస్తున్నది.

కేసరి మాస పత్రికలో ప్రచురించిన నా కథ 'కథల మామయ్య'కు కరుణాకర్ గీసిన చిత్రాన్ని చూసి గీసిన చిత్రం కూడా ఈ నోటుబుక్‌లో ఉంది. మంచి చిత్రాలు గీయడానికి సాధన చేస్తూ చిత్రకళా రంగంలో వృద్ధిలోకి రావాలని ప్రయత్నం చేస్తున్నది.

''ఇంటర్ తర్వాత ఏం చదువుతావు, ఏం ఉద్యోగం చేయాలనుకుంటున్నావు'' అని నేను ఈ మధ్యనే అడిగాను.

దానికి సమాధానంగా మా కీర్తన చెప్పిందేమిటంటే ''ఇంటర్ తర్వాత ఏం చదవాలో ఇంటర్‌లో ప్రవేశించాక చెప్తా, ఇక ఉద్యోగమంటారా, అప్పుడు దొరికే అవకాశాలనుబట్టి ఉంటుంది కదా తాతయ్యా! ఒకటి మాత్రం చెప్పగలను. ఏ ఉద్యోగం చేసినప్పటికీ పార్టుటైంగా, ఖాళీ సమయాల్లో చిత్రాలు మాత్రం గీస్తూనే ఉంటాను''

ఈ లాంగ్ నోటు బుక్‌తోపాటు కాపురాజయ్య గీసిన

చిత్రాల పుస్తకం కూడా ఇచ్చి వెళ్ళింది. ఆ పుస్తకం తిరగేస్తూ అతని చిత్రకళా నైపుణ్యాన్ని మనసులోనే అభినందించుకుంటూ పరిసరాలను గమనించకుండా నన్ను నేను మరచిపోయి ఉండగా, హఠాత్తుగా మంటలు మండడం, పొగవ్యాపించడం నా దృష్టికి వచ్చింది. విద్యుత్తు మీటర్ కాలిపోతూ వుంది. గదినిండా పొగలు వ్యాపిస్తూనే వున్నాయి.

మంటలు ఆర్పడం ఎలా అని నేను ఆలోచిస్తుండగానే గది బయట 'టపీ'మని శబ్దం వినిపించింది. చురుగ్గా ఆలోచిస్తూ ఫ్యూజు తీసెయ్యాలని ఆలోచిస్తుండగానే మంటలు ఆరిపోయాయి. నేను గది బయటకు వచ్చి చూశాను. మీటర్ సర్వీసు వైరు కనెక్షన్ ఊడిపోయి కనిపించింది. కనెక్షన్ ఊడిపోయి ఉండకపోతే మంటలు విజృంభించి ఉండేవి... పెద్దప్రమాదం తప్పిందని నాకు అర్థమయింది.

ఇరవై సంవత్సరాల క్రితం మీటర్లను ముందు గదిలో అమర్చేవారు. ఇప్పుడయితే ఇంటి బయట గోడలకు సేఫ్టీ ప్రదేశాలలో అమర్చుతున్నారు.

గదిలోకి వచ్చాను. మీటర్ కాలిపోవడమే కాదు, పొగబట్టి అంతకుముందున్న అందాలను పోగొట్టుకొని

5 రేణి గుంట, కాజీపేట స్టేషన్లకి చాలా పాప్యులారిటీ వుండేది. ఆరోజుల్లో ఒంగోలు స్టేషన్లో కాఫీ యమ టేస్టీగా వుంటుందని చెప్పుకునేవారు. రైల్వే ఇంగ్లీష్‌మీద చాలా చెణుకులుండేవి.

ఇంకా నేను రైలు పెట్టెలోకి వెళ్ళనేలేదు. కొన్ని ఫేమస్ ముష్టిపాటలు రైలు చప్పుడులో కూడా ఖంగున వినిస్తుండేవి. "వేదుకొండల సామి వెక్కడున్నావయ్యా, వెన్ని మెట్లెక్కినా కానరావేమయ్యా" యీ పాటల్లో ఎన్న తగింది. రైళ్ళలో మానవసంబంధాలు అంత గొప్పగా వుండవ్. 'కాస్త జరగండి' అంటుంటారు కొందరు. ఇహ నావల్లకాదంటారు మరి కొందరు. పావుగంట ప్రయాణంలో ఒక్కోసారి ముష్టియుద్ధాలయ్యేవి.

అసలీ టాపిక్‌లో వేలు పెట్టడమంటే రైలు కింద పెట్టడమే. ఇప్పుడు నేను చాలా విషయాలు టచ్ చేయలేదు. అవన్నీ నాకు తెలియదను కుంటారని జంకు.

పోనీ రాద్దామా అంటే తెమలదు. ట్రాలీ, మోటారు ట్రాలీ గురించి రాయనే లేదు. ఫిష్ ప్లేట్ నించి బడాబడా మేకులు తెచ్చుకుని ఇంట్లో మేకులు కొట్టుకోడానికి, పాత్రల సొట్టలు తీసుకోడానికి వాడే వాళ్ళం. పిల్లలు ప్రయోజకులైనారని తల్లులు ఆనందించేవారు.

ఒకటి రెండు జ్ఞాపకాలతో ముగిస్తా ప్రస్తుతానికి. మరోసారి విశ్వరూపం చూపిస్తా.

వేగంగా వెళ్తున్న రైలుని ఎర్రచొక్కా విప్పి ఆదుర్దాగా భయంగా వూపుతూ రైలాపాడు ఓ పాతికేళ్ళ యువకుడు. రైలు కీచుమంటూ ఆగింది. రైలుకి ఒక్క బ్రేకు కాదు, ప్రతి చక్రానికి బ్రేకు వుంటుంది.

గార్డ్ ఒక్కసారి కిందికి గెంతాడు. ప్రయాణీకుల్లో ఉత్కంఠ. ఇలాంట ప్పడు ప్రతివాడూ ఓ వ్యాఖ్య ఓ అభిప్రాయం ఓ అనుభవం ఓ అనుమానం వ్యక్తం చేస్తాడు.

ఆ యువకుడు "ఎవరన్నా అగ్గిపెట్టె వుంటే యివ్వండి. బీడి ఎలిగించుకోవాల. ఇందాకడ్నుంచి ఒక్కడూ తగల్లేదు" అన్నాడు.

"హార్నీ అగ్గిపెట్టెకోసం రైలాపుతావా" అని నివ్వెరపోయారు.

ఈ వార్తని ప్రచురిస్తూ 1976లో ఇండియన్ ఎక్స్‌ప్రెస్ 'ది మాచ్‌లెస్ ఎక్స్‌పీరియన్స్' (The Matchless Experience) అని హెడ్డింగ్ పెట్టింది. మరొక్కమాట.

ఒకసారి కరుణశ్రీ గుంటూరు నుంచి రేపల్లె వెళ్తున్నారు. రైల్లో ఓ బిచ్చగాడు, "కూర్చుండ మా యింట కుర్చీలు లేవు నా పెనయాంకమే సిద్ధపర్చనుంటి" అని పాడుతూ ఆయన ముందే చెయ్యి జాపాడు.

పక్కనేవున్న నాలాంటి శిష్యుడు "తప్పు తప్పు ఆయనే రాసిందా పద్యం" అనబోతే కరుణశ్రీ వారించారు. తెగ మురిసిపోయి జేబులోంచి పావలాకాసు తీసి వానికిచ్చారు. నలభై ఏళ్ళక్రితం పావలా అంటే... పెద్ద కానుకే!

(రైల్వే శాఖలో ఉన్నతోద్యోగాలు చేసి, ఇప్పటికీ రైళ్ళతో సత్సంబంధాలు నడిపే నా హితాభిలాషి, మాన్యశ్రీ పొత్తూరి శివరావు గారికి గౌరవంగా...) ■

## ఆపరేషన్

ఒకడు

పదవి కొరకు

నరమేధం చేస్తున్నాడు

వాడు మాయపాచికలతో

శకునిలా చీలికలు సృష్టిస్తున్నాడు

వీడు

కులసంఘాల పేర

'సంకుల' రాజకీయాల్తో ఆడుతున్నాడు

వేరొకడు

వ్యవస్థ పై తిరగబడి

విప్లవాగ్ని గుండాలు సృష్టిస్తున్నాడు

మరొకడు

పలురకాల ఉగ్రవాద బీజాల్ని

ప్రార్థనా మందిరాల్లో నాటుతున్నాడు

ఎవడో...

చంపుతున్నాడు...!

ఎవడో

చస్తున్నాడు...!

ఎవరెవరో...

శలభాలవుతున్నారు...!

అంతు తెలియని...

పరాయి...

హస్తా సర్పయాగాల్లో...?

'స్వాహా' అవుతున్నారు!

చచ్చేవాడు... నా వాడే...

చంపేవాడు.... నా వాడే...

వ్యవస్థ ఏదైనా... ఏమైనా

నిరంతరం బలిపశువును... 'నేనే'!

చిత్రం...!

వాడు... వీడు... ఇద్దరూ

నా రెండు కళ్ళయినప్పుడు

ఏ కన్ను పొడుచుకొను...?

చకొనా

నల్లగా వికృతంగా మారిపోయింది. మీటర్ అమర్చిన ప్రాంతం పొగబట్టి గోడకూడా నల్లగా మారిపోయి నన్ను వెక్కిరిస్తున్నట్టుగా అనిపించింది.

తినే పదార్థాలను ఉన్నపళంగా సృష్టించలేము. నీరును, గాలిని కూడా సృష్టించలేము. కాని మంటలను మాత్రం రాపిడితో ఉన్నచోటనే సృష్టించి ప్రయోజనమో, ప్రమోదమో పొందగలము కదా! పంచభూతాలలో నిప్పు విచిత్రమైన భూతం.

సూర్యుడు అస్తమించాడు. చీకట్లు వ్యాపిస్తున్నాయి. చుట్టుపక్కల ఇళ్ళల్లో వెలుగులు విరజిమ్ముతున్నాయి. నేను ఆలోచించడం మానేసి కొవ్వొత్తి వెలిగించాను. గదిలో వ్యాపించిన వెలుగు పలుచగా బలహీనంగా... అతి దీనంగా ఉంది.

మార్చి మాసం కదా! వాతావరణం ఎలా వుంటుంది. వేడిగా... గదిలో అయితే మరింత వేడిగా... కిటికీలో నుండి బయటకు చూశాను. గాలివస్తూ వుంది. కని ఎంచడం లేదండి బాబూ! శరీరానికి చల్లగా తగిలితే అలా చెప్తున్నాను. కరెంటు తీగలు కనిపిస్తున్నాయి. ఆ తీగలు వెండి రంగులో తెల్లగా ఉండడం కనిపిస్తున్నది. ఆ తీగలు గాలికి ఊగడం కనిపిస్తున్నది. కాని తీగల ద్వారా వచ్చే విద్యుత్తు మాత్రం కనిపించడంలేదు. బల్బు వెలిగినప్పుడే విద్యుత్తు కనిపిస్తున్నది వెలుగు రూపంలో.

వెండి రంగులో ఉండే తీగల ద్వారా భౌతికంగా కనిపించని విద్యుచ్ఛక్తి సరఫరా కాకపోవడంవల్ల, నిన్నటి వరకు వెలుగులు విరజిమ్మిన ట్యూబులైటు సమస్తం కోల్పోయిన కోటీశ్వరుడు చిప్పలో ఉన్న తిండిని తింటున్న పేదవాని వైపు ఆకలిగా చూస్తున్నట్టు, కొవ్వొత్తి వైపు దీనంగా చూస్తున్నది.

టెలివిజన్ రకరకాల రంగురంగుల దృశ్యాలను ప్రసంగాలను, సంభాషణలను, పాటలను వినిపించకుండా మౌనంగా తపస్సు చేస్తున్న రుషీశ్వరునిలా ఉండిపోయింది. ఫ్యాను తన చుట్టూ తాను తిరుగుతూ గాలి అందించకుండా నిశ్చలంగా దీనంగా శక్తిహీనంగా చీకటి వెలుగులను చూస్తూ ఉండిపోయింది. ఫ్రిజ్

అంతర్భాగంలో శీతలత్వం కోల్పోయి, తన కడుపులో దాగిన పదార్థాలకు తన శక్తిహీనతను మౌనంగా తెలియజేస్తున్నది.

❖ ❖ ❖

మరునాడు ఎస్.పి.డి.సి.ఎల్ ఎలక్ట్రిసిటీ మెయిన్ ఆఫీసుకు వెళ్ళాను. అందులో సంబంధిత సెక్షన్ ఆఫీసర్ దగ్గరకు వెళ్ళి నా సమస్యను చెప్పాను.

''మీ సమస్యను మీ ఇంటి వివరాలను తెలియజేస్తూ దరఖాస్తు రాసి ఇవ్వండి'' అన్నాడాయన.

నేను దరఖాస్తు రాసి అతని చేతికి అందించాను.

మా ఇల్లు సంతోష్ నగర్‌లో సిద్ధార్థ స్కూలుకు దగ్గర ఉంది. మా ఇంటి ప్రహరి గోడకు మా కూతురు పేరిట 'స్రవంతి నిలయం'అనే అక్షరాలు చెక్కిన మార్బుల్ స్టోన్ అమర్చబడి వుంది.

''మీరు అయిదువందల రూపాయలు కూడా ఇప్పుడే ఇచ్చిపోతే ఈరోజే మీపని పూర్తవుతుంది'' అన్నాడాయన దరఖాస్తు టేబుల్‌మీద పెట్టేసి నా వైపు చూస్తూ.

''ఈ డబ్బు ఎందుకు సారు'' అన్నాను.

''మరి మీ ఇంటి మీటర్ కాలిపోయిందని దరఖాస్తు ఇచ్చారు కదండి. కాలిపోయిన మీటర్ తీసేసి కొత్త మీటర్ అమర్చాలి కదండి. అందుకు'' అన్నాడు నాటక పక్కీలో.

నేను అయిదువందల రూపాయలు అతని చేతిలో పెట్టి ''రిసిప్టు ఇవ్వండి'' అన్నాను.

''రిసిప్టు బుక్ ప్రస్తుతం నా దగ్గర లేదు. నేను డబ్బులు తీసుకున్నాను కదా! మీకు మీటర్ ఈరోజు సాయంత్రం వరకువ స్తుంది. ఈ రాత్రి మీ ఇంట్లో చీకటి ఉండనే ఉండదు. వెలుగే వెలుగు'' అన్నాడాయన ఉల్లాసంగా నవ్వుతూ.

''మీటర్ ఫిటింగ్‌కు మీరు ఎవరిని తోలిస్తారో తొందరగా ఆ ఏర్పాటు చేయండి సారు'' అన్నాను.

''నేను ఎవరినో తోలిస్తాను. మీ పని పూర్తి చేయిస్తాను. మీ ఇంట్లోకివెలుగు రప్పిస్తాను... మీరు నిశ్చింతగా వెళ్ళండి'' అన్నాడాయన.

నేను ఇంటికి చేరిన రెండు గంటల తర్వాత ఒక హెల్పర్ వచ్చాడు. ఇంటిముందు సైకిల్ స్టాండువేసి మీటర్ పట్టుకొని గేటు తెరచుకొని లోనికి వస్తూ ''సారు'' అన్నాడు.

నేను గదిలోకి రమ్మన్నాను. కాలిపోయిన మీటర్ వైపు దీనంగా చూశాను.

## కవితల గుత్తులు

డాంకతిరుగుడు వ్యవహారం
డోకు తెప్పిస్తుంది
నిత్య జీవితంలో
అది సహిస్తుంది
రాజకీయ మంత్రాంగంలో
అప్యాయతా పలకరింపు
ఆత్మానుసారం నడచుకుంటే...
జీవితంలో
ఏ ఇబ్బంది లేదంటాను!
తగాదాలలో భుజబలం
తాత్కాలిక విజయం
సామరస్యమే సర్వావస్థలలో
జయం జయం!
అసూయ తొంగి చూస్తుంది
ప్రేలో... రోమరోమం
ద్వేషం
అమానవీయం!
ఆత్మసవ్వడుల పలికించే
మువ్వల నాదం
అంతిమ గమ్యం
ఆనంద నర్తనం!
అవసరానికి మాట్లాడాలి
మాటల్లో... హృదయం ఉట్టిపడాలి
మౌనాన్ని తట్టిలేపాలి
మానవతను ఆదరించాలి!

యస్.యస్.రెడ్డి

హెల్పర్ మీటర్‌ను గోడనుండి ఊడదీశాడు. విద్యుత్తు ఆఫ్‌చేసి వచ్చి సర్వీసువైరు ఊడదీసి దానిని కొలిచి అంతే పొడవుగల వైరు తెమ్మన్నాడు.

నేను నిమిషాలమీద అక్కడికి దగ్గరలోనే ఉన్న షాపుకు వెళ్ళి మంచి కంపెనీ సర్వీసు వైరు కొని తెచ్చాను. హెల్పర్ చకచకా మీటర్‌ను గదిబయట మెట్లుపక్కన ఉన్న ఇంటి గోడకు అమర్చాడు. ఇంటి ముందున్న కరెంటు స్తంభంపైకి తొండలాగా గబగబా ఎక్కేసి సర్వీసు వైరు కనెక్షన్ ఇచ్చేశాడు.

ట్రాన్స్‌ఫారం దగ్గరకు సైకిలుమీద రివ్వున వెళ్ళి విద్యుత్తును ఆన్‌చేసి పోయినంత వేగంతో తిరిగి వచ్చి ''లైటువేసి చూడండి సారు'' అన్నాడు.

నేను స్విచ్ ఆన్ చేయగానే ట్యూబ్‌లైట్ కాంతులు విరజిమ్ముతూ నవ్వుతున్నట్టు అనిపించింది. 'ఇంట్లో వెలుగే వెలుగు' సెక్షనాఫీసర్ అభినయపూర్వకంగా అన్నమాటలు జ్ఞప్తికి వచ్చాయి. ఫ్యాన్ స్విచ్ ఆన్ చేశాను. ఇక నా సత్తా చూసుకో అన్నట్టు ఫ్యాన్ గిరగిర చకచకా తిరగసాగింది.

హెల్పర్ నా ముందుకు వచ్చి నిలబడి ''సారు పని పూర్తయింది కదా! ఇక మీకు ఏ సమస్యలు ఉండవు. రెండు వందలు ఇచ్చేస్తే నేను వెళ్ళిపోతాను'' అన్నాడు.

''రెండు వందలా! మళ్ళీ ఈ రెండువందలు దేనికి. నేను మీ ఆఫీసులో మీ చతురోక్తుల ఆఫీసర్‌కు అయిదు వందలు ఇచ్చాను కదా!''

''చతురోక్తుల ఆఫీసరంటే... మీరనేది ఆ నడ్డి ముక్కు, బట్టతల ఆఫీసరే కదా!''

''అవును అతనికి నడ్డిముక్కు, బట్టతల ఉన్నమాట నిజమే. అతనికే అయిదువందలు ఇచ్చి ఇంకా అయిదు గంటలు కూడా కాలేదు. మళ్ళీ ఈ రెండు వందలు దేనికి?''

''మీరు రెండువందలు దేనికి అని రెండుసార్లు అన్నారు. నేను రెండుసార్లు చెప్పను. ఒక్కసారే చెప్తాను. ఈ రెండువందలు మీటర్ ఫిటింగ్, సర్వీసు వైరు ఫిటింగ్ వగైరా పనులకు... సరేనా'' అని పెద్ద కంఠస్వరంతో అన్నాడు.

హెచ్చుతోకాక తగ్గిమాట్లాడడం నాకే మంచిదనుకున్నాను. అతనికిచ్చిన అయిదువందలు ఫిటింగ్ ఛార్జీలకు కాదా?'' అన్నాను.

''కాదు... ఆ డబ్బు ఆ ఆఫీసర్ ఎందుకు తీసుకున్నాడో ఆ ఆఫీసర్‌నే అడగండి. నాకు మాత్రం రెండు వందలు ఇవ్వవలసిందే. లేకపోతే మీ ఇంట్లో మళ్ళీ

## బాలలం - భారతీయ బాలలం

బాలలం - బంగారు బాలలం !!
భారతీయ బాలలం!!
మేం భారతీయ బాలలం!!

అంతా మేమంతా ఒకే గొంతు
ఒకే స్వరం, ఒకే మనసు కలిపి పాడుతాం
మేమంతా ఒకే జాతి
మాదంతా ఒకే కులం
ఒకే జాతి, ఒకే కులం మేమంతా భారతీయులం
'బాలలం భారతీయ బాలలం'

సమత, మమత, సహజీవన శాంతి కాములం
సత్యం, ధర్మం, శాంతి, అహింసలు మా ప్రాణం
గమ్యం, మార్గం, లక్ష్యం అంతా అమృతత్వమే
నామం, రూపం, భావం అంతా చిన్మయత్వమే॥
'బాలలం భారతీయ బాలలం'

కులములేమైన - సద్గుణ సంపన్నులం
మతములేమైన - మానవతా పూర్ణులం
జాతికి జీవం మేమే
క్రాంతికి మూలం మేమే
ప్రగతికి, సుగతికి, సుగుణశీలతకు
జగతికి ఆదర్శం మేమే॥
బాలలం భారతీయ బాలలం
భారత భాగ్యవిధాతలం
బాలలం బంగారు బాలలం
మేం భారతీయ బాలలం॥

బి.జనార్ధనరావు

చీకటే...''

''నువ్వు ఆ ఆఫీసులో పనిచేసే ఉద్యోగివి కాదా. ఇది నీ డ్యూటీ కాదా'' అన్నాను.

''నేను ప్రభుత్వ ఉద్యోగిని కాదు. ఎవరు పనికి పిలిస్తే వాళ్ళ ఇళ్ళకు వెళ్ళి పనిచేసి పనికి తగిన డబ్బు తీసుకునే వాడిని. నన్ను నియమించింది మాత్రం ఆ ఆఫీసు వాళ్ళే''

నేను ఆలస్యం చేయకుండా ప్యాంటు జేబులో నుండి రెండు వందరూపాయల నోట్లు తీసి అతని చేతిలో పెడుతూ ''ఇప్పుడు నీ ముఖములో వెలుగే వెలుగు కదూ'' అన్నాను.

అతడు పకపకా నవ్వుతూ ''వస్తా సారు'' అంటూ సైకిలెక్కి హీరోహోండా నెక్కినంత ఠీవిగా వెళ్ళి పోయాడు. మళ్ళీ పుస్తక పఠనంలో లీనమయ్యాను. చీకటిపడుతుండగా స్విచ్ఆన్ చేశాను.

చీకట్లు వ్యాపిస్తుండడంతో ట్యూబ్‌లైటు వెలుగు మరింత ప్రకాశవంతంగా వెలుగుతున్నట్టు అనిపించింది. టి.వి స్విచ్ ఆన్ చేశాను. ఆ చానల్‌లో 'నిన్నలేని అందమేదో తొంగిచూచె నీరేయి... ఎవరో హాస్య నటుడు అదోరకంగా పాడుతున్న పాట అది.

ఛానల్ మార్చాను. ఎ.సి.బి దాడిలో పెద్ద చేప. ఆదాయానికి మించిన ఆస్తులు, డిప్యూటీ కలెక్టర్‌గా పని చేస్తున్న జగపతి బాబు ఇల్లు సోదా చేయగా నలభై రెండు లక్షల నగదు మూడున్నర కిలోల బంగారం, హైద్రాబాద్‌లో రెండు ప్లాట్లు, మూడంతస్తుల బిల్డింగ్, రంగారెడ్డి జిల్లాలో ఆరు ఎకరాల ద్రాక్షతోట వరంగల్‌లో పదిగుంటల భూమి, నిజామాబాద్‌లో ఎనిమిది ఎకరాల చెఱకు తోట... ఇంకా సోదా జరుగుతూనే వుంది.

మరో వార్త ప్రభుత్వ భూమిని కబ్జా చసిన ఎం.పి గారి బావమరిది... మరోవార్త విజయవాడలో ఒక బాలిక దారుణ హత్య... బస్సు లారీ ఢీ ఎనిమిదిమంది దుర్మరణం, పదమూడు మంది ఆస్పత్రిపాలు... కాలేజీ అమ్మాయిపై ప్రేమోన్మాది యాసిడ్ దాడి... భార్యను చంపిన భర్త... మరో వార్త ఆస్తి తగాదాలో అన్నను చంపిన తమ్ముడు... గవర్నర్ రాసలీల వార్తలు వినడానికే వణుకు పుట్టించేలా వున్నాయి.

ఛానల్ మార్చాను. 'పాడుతా తీయగా కార్యక్రమంలో వీనులవిందుగా వినిపిస్తున్న పాట... 'గాంధీ పుట్టిన దేశం రఘురాముడు ఏలిన రాజ్యం... ఇది సమతకు మమతకు సంకేతం...'

మా రుక్మిణి మనుమరాలుతో సహా ఆటో దిగివస్తూ

## తప్పెవరిదన్నది కాదు!

ఒక దగ్గర టి ట్వంటీలు
మరోదగ్గర
సంగీత మహా సంగ్రామాలు ఒక దగ్గర ప్రాజక్టుల
పరంపర
మరో దగ్గర గుక్కెడు నీటికోసం ఆక్రందన
ఒక దగ్గర గోల్‌కిక్ కోసం
నిరంతర పోరాటం
మరోదగ్గర తిండిగింజ కోసం
ఆరాటం
ఒక దగ్గర ఎ.సి గదుల్లో
సుఖనిద్ర
మరోదగ్గర మలేరియాతో
వణుకు జ్వరాలు
పేదోడిమీద సెమినార్లు
స్వరాజ్యంమీద సెంటినరీలు
బ్రతుకుబండిలాగలేని
ఆత్మహత్యలు మరోప్రక్క...
తప్పు తనవద్దలేదని
వైట్‌కాలర్లు
మేం ఏంపాపం చేశామని
అట్టడుగు వర్గాలు
స్పందిద్దాం పాజిటివ్‌గా
మన వైట్‌కాలరు
వాడేకదా ఇస్త్రీచేస్తున్నాడు!

మరో భారతీయుడు

''మీటర్ ఫిటింగ్ అయిపోయినట్టుందే. నిన్నటికి నేటికి ఎంత భేదం చీకటి వెలుగు... అన్నట్టు కరెంటు మోటారు పెట్టారా'' అంది.

''నేను పెట్టివస్తాను గానీ నువ్వు నీ పనులు చూసుకో'' అని బయటకు వెళ్ళి కరెంటు మోటర్ స్విచ్ ఆన్‌చేసి లోనికి వచ్చాను. రుక్మిణి బట్టలు మార్చుకొని వచ్చి నాలుకుర్చీలో కూర్చుంది. చేతిలో వున్న చిన జీయర్ స్వామి ముఖచిత్రం గల పుస్తకం తిరగవేయ సాగింది.

''తాతయ్యా! చినజీయర్ స్వామి ప్రసంగంమాట ఎలా వున్నా... స్వామి వారి పాదపూజకు ఇరవై అయిదు వేలు, లక్ష్మిపూజకు నూటపదకొండు, రుక్మిణీ కళ్యాణ మునకు అయిదునూటపదహార్లు, గోదానం వెయ్యి నూటపదహార్లు, కైంకర్యముకు శక్త్యానుసారం ఇవ్వచ్చుట. జనానికి ఎంత భక్తో వందలాదిమంది పాదపూజలు, లక్ష్మిపూజలు, కళ్యాణాలు, గోదానాలు చేయిస్తూనే వున్నారు. ఇలా వచ్చిన డబ్బును ఆస్వామివారు దేనికి ఉపయోగిస్తారు తాతయ్యా!'' అంది.

నేను ప్రశ్నార్థకంగా ముఖం పెట్టాను.

''అంగవైకల్యం ఉన్నవాళ్ళకు, అనాథలకు, నిరుపేదలకు విద్యాబుద్ధులు చెప్పిస్తూ, ఆర్థిక సహకారాలు అందిస్తూ లోకకళ్యాణం కోసం ఉపయోగిస్తారనుకుంటాను'' అంది రుక్మిణి.

''ఊహించి చెప్పడమెందుకు? తెలిస్తే తెలిసిన విషయమే చెప్పాలి. తెలియకపోతే తెలియదని చెప్పాలి. ఇలాంటి విషయాలు తెలుసుకోవడానికి ప్రయత్నించాలి. భక్తులు ఇచ్చే డబ్బు స్వామివారు సద్వినియోగం చేస్తున్నట్టయితే ఆయననే మన మార్గదర్శకులుగా భావించాలి. మనం కూడా ఆర్థిక సహకారం అందించాలి.

ఆధ్యాత్మిక విలువలు బోధిస్తూ సమాజ సంక్షేమానికి పాటుబడుతున్న వాళ్ళను జనం ఆదరించవలసిందే కాని కొందరు స్వాములు భక్తులను నమ్మిస్తూ కోట్లాది ఆస్తులు సంపాదిస్తూ భోగలాలసులై జీవిస్తున్నారు.

## ఆరోహణం నుంచి పరిపక్వత వరకూ...

మనిషి మూగ అయినపుడు
అదేమిటో...
మౌనానికి కూడా కోపమే కాబోలు
మనసు శూన్యమై వెలిసిపోతుంది.
అంతులేని నిశ్శబ్దమంతా
అణువు అణువునా పరచుకుంటుంది
ఆలోచన వికృతమయ్యే కొద్దీ
మనసు చెదరిన తటాకమవుతుంది
జ్ఞాపకాల సుడిగుండాలు
సునామీగా ఎగసినపుడు
మనోతీరం ఆతలాకుతలమవుతుంది
కలతకు, వ్యథకు మధ్య కడలి కండరాలు
ఒత్తిడికి లోనైనప్పుడు
వెన్ను జలదరించి ఉబికే కన్నీటి కన్ను
కంటి చూపు అంచులు దాటి
ఏ పాపమెరుగని చెక్కిలి ఎడారి తడుపుతూ
గంగా ప్రవాహై జాలువారుతుంది
నిశ్శబ్దపు బాధను కన్నీటి కెరటాలు
మోసుకుంటూ తిరిగి మనోతీరం చేరగానే
అప్పటివరకు బండరాళ్ళ బరువును
బలవంతంగా
మోస్తున్న గుండె మంచు శిల అవుతుంది.
ఎడాపెడా అన్ని ఆటుపోట్లను తట్టుకుని
పైకి లేచిన మనసు
అరవిరిసిన 'కలువ'కు ప్రతిరూపమౌతుంది
తపన ఫలించి భగవత్సాక్షాత్కారమైనట్టు
మనసు నిరాకరమై
ఓంకార నాదంతో మమేకమవుతుంది.

కొత్తపల్లి ఉదయబాబు (పూర్ణోదయ)

అలాంటి వాళ్ళ విషయంలో జనం అప్రమత్తంగా ఉండాలనేదే నా అభిప్రాయం''

రుక్మిణిలోనికి వెళ్ళి జామపండ్లు, నిమ్మపండ్లున్న బుట్టతెచ్చి కీర్తనకిచ్చింది. కీర్తన వాళ్ళ ఇంటివైపు వెళ్ళి పోయింది.

రేపు కూడా స్వామివారి ప్రసంగం వినడానికి వెళ్తారట.

❖ ❖ ❖

కొత్తమీటర్ ఫిట్‌చేసి అప్పటికే అయిదారు నెలలు గడచిపోయాయి. ఒకరోజు విద్యుత్తు ఛార్జితోపాటు మీటర్ ఛార్జి కూడా వడ్డించి వచ్చింది. అదేరోజు కరెంటు ఆఫీసుకు వెళ్ళి వాకబ్ చేశాను. ఆ సెక్షనాఫీసరుకు నేనిచ్చిన డబ్బు ఆఫీసు అకౌంటులో జమచేయలేదని ఆ సెక్షన్‌కు కొత్తగా వచ్చిన ఆఫీసర్ చెప్పాడు.

అప్పుడు ఆ పాత రోత అవినీతి ఆఫీసర్‌మీద ఎంతెంత కోపం వచ్చిందో. ఇలాంటి అవినీతి అధికారు లకు భయంకరమైన రోగాలు వచ్చి కుళ్ళి కుళ్ళి చావా లని నా మనసు శపిస్తూనే వుంది. 'తన కోపమే తన శత్రువు' మనసులోకి రాగానేకోపం క్షణంలో మటు మాయమయింది.

''ఇప్పుడు ఏం చెయ్యమంటారు సారు'' అన్నాను కొత్త ఆఫీసర్‌తో.

''కరెంటు బిల్లుతోపాటే మీటర్ రేటు కూడా చెల్లించవలసిందే లేకుంటే విద్యుతుత కనెక్షన్ కట్ చేయబడుతుంది'' అన్నాడాయన.

ఆ నెల కరెంటు బిల్లుతోపాటు మీటర్‌రేటు కూడా చెల్లించి రిసీప్టు అతి భద్రంగా దాచి వుంచాను.

అవినీతి దావానలంలా వ్యాపిస్తున్నది. ఈ అవినీతి భూతాన్ని ఆపే శక్తి ఎవరికీ లేదా? ఎ.సి.బి అధికారులకు ఉందేమో... వాళ్ళు మాత్రం ఎంతమంది అవినీతి అధి కారుల రహస్యాలను బట్టబయలు చేయగలుగు తున్నారు. ఈ అవినీతికి అంతం ఎప్పుడు??.... ??.... ప్రజా ఉద్యమాలు వస్తే తప్ప దీనికి అంతం లేదేమో?

ఆరోజు అవినీతి అధికారులను గురించి ఆలో చిస్తూ... ఆలోచిస్తూ నిద్రలోకి... ఒక దృశ్యం. ఏదో ఒక ఆఫీసు ముందు చాలామంది స్త్రీలు పురుషులు గజి బిజిగా తిరుగుతున్నారు. కొందరు స్త్రీలు అవినీతిపరు లను తిట్టిన తిట్టు తిట్టకుండా తిడుతున్నారు. కొందరు శాపనార్థాలు పెడుతున్నారు.

ఈ అవినీతిపరుల నోళ్ళు పడిపోను... వీళ్ళు సర్వ నాశనంగాను... లంచగొండితనం నశించాలి. లంచ

## గణనాయకా ఓ గజాననా...

గజ ముఖరూపమునగ
ణాధ్యక్షుడవు నీవేనయ్యా!
నా మనసున నిలిపితి నిన్నేనయా!
యక్ష కిన్నెర సంసేవిత పూజిత
కందర్ప దర్పక సుత నుతింతునిన్ను
శుభాలనిచ్చి, విఘ్నాలనుంచి కావవయా
భక్త వరదమము కావగరావయ్యా!
దాక్షాయణికి తనయుడవైతివి
యక్కడనైనా నీపేరే, నీరూపే గదయ్యా!
కంజదళనేత్రా, వరదాగణాధిపా
గౌరీపుత్రా! మూషిక వాహన గజాననా
రీతులనెన్నో కుడుములుండ్రాళ్ళు గొనవయ్యా
కుంజనా సురభంజనా, ఓ బొజ్జగణపయ్య
మాతాపితల చుట్టి అగ్రస్థాన మొందితివి
రంగవల్లులు తీర్చితిమి, హంగుగ నిల్పితిమి
భజనలు చేసి, పూజలు సల్పెదమయ్యా
జేజేలు అర్పించి, భక్తితో నిన్ను కొలిచెదము

డా|| కె.సుందరలక్ష్మి

గొండి అధికారులను తరిమిగొడదాం. అవినీతి అధి కారులు డౌన్ డౌన్... రెండవ దృశ్యం ఎ.సి.బి అధి కారులు వివిధ సంస్థల అవినీతి అధికారులను జీపుల్లో, వ్యాన్లలో వందలాది మందిని తరలిస్తున్నారు.

మరో దృశ్యం కొందరు దొంగ బాబాలను... మోస గాళ్ళను, కీచకులను... మరొక దృశ్యం అత్యవసర యాజమాన్యం పరిశోధనా నిర్వహణ సంస్థ (ఇ.ఎం. ఆర్.ఐ) వ్యవస్థాపక అధ్యక్షుడు రామలింగరాజు సత్యం

కుంభకోణంలో ఎన్నో నెలల క్రితం జైలుకెళ్ళాడుగా, ఆయన కూడా కటకటాల వెనుక దీనంగా హీనంగా కనిపిస్తున్నాడు. దృశ్యాలు ఒకటి తర్వాత ఒకటి క్రమంగా మారుతున్నాయి.

అవినీతిపరులు కొందరు తలలు వంచుకుంటున్నారు. కొందరు ముఖాలను బట్టలలో దాచుకుంటున్నారు. జనం వాళ్ళను హేళన చేస్తున్నారు. కొందరైతే అవినీతిపరులవైపు చెప్పులు విసురుతున్నారు.

టి.వి ఛానల్ వాళ్ళు కెమరాలలో ఆయా దృశ్యాలను చిత్రీకరిస్తున్నారు... అవినీతి నిరోధక శాఖ వర్ధిల్లాలి... న్యాయవ్యవస్థ వర్థిల్లాలి... నాకు మెలకువ రావడం దృశ్యాలన్నీ మాయమై... పై నున్న ఫ్యాను తిరుగుతుండడం కనిపించింది. నేను ఆశ్చర్యపోయాను... ఇదంతా కలేనా! నిజంగానే... నిజంగానే అవినీతి పరులందరినీ ఎవరినీ వదిలిపెట్టకుండా జైళ్ళకు తరలించి శిక్షిస్తే ఎంత బాగుండేది.

కొన్ని నెలలు గడచిపోయాయి.

అదే ఎలక్ట్రిసిటీ ఆఫీసులో పనిచేస్తున్న గిరిధర్ అనే వ్యక్తి మా పక్కింట్లో మేడమీది పోర్షన్ అద్దెకు తీసుకొని అందులో చేరాడు. ఆరోజు నేను మా బంగ్లాపైకి వెళ్ళినప్పుడు అతడు కనిపించాడు. మేము పై అంతస్తు నిర్మించలేదు.

నేను ప్రతిరోజు సాయంత్రం బంగ్లాపైకి వెళ్ళడం వాకింగ్ చేయడం ఒక అలవాటు. మా ఇంటి ఆవరణలో వున్న నిమ్మచెట్టు, జామచెట్టు, ఆ చెట్లకు గుత్తులు గుత్తులుగా ఉన్న నిమ్మపండ్లను, జామపండ్లను చూస్తూ ఉండడం... 'మేము మీకు మంచి ఆహారం అందిస్తాము, సి విటమిన్ మాలో పుష్కలంగా ఉంటుంది. ప్రతిరోజూ మమ్మల్ని ఆరగిస్తే మీకు రోగనిరోధక శక్తి పెరుగుతుంది. క్యాన్సర్‌లాంటి భయంకర వ్యాధులు కూడా మీదరిదాపుల్లోకి రాకుండా కాపాడుతాం తెలుసా' ఆ నిమ్మపండ్లు, జామపండ్లు పోటీపడి నాకు చెప్తున్నట్టే అనిపించింది.

గాలి వీచడంతో ఆ చెట్ల కొమ్మలు కొత్తగా నాట్యకళను అభ్యాసం చేస్తున్న అమ్మాయిల్లాగా కదులుతున్నాయి. ఆ చెట్లు నావైపు పచ్చగా చూస్తూ గలగలా నవ్వుతూ అంటున్నాయి మేము అంటే మా వృక్షజాతి మీరు పీల్చుకొని వదిలేసిన చెడుగాలులు పీల్చుకొని మీ ఆరోగ్యాన్ని కాపాడే స్వచ్ఛమైన గాలిని అందిస్తాము. మా జాతిని ఎంత అభివృద్ధి చేస్తే అంత మంచిది. నీడనిస్తాము. కలపనిస్తాము ఆచెట్లు అలా ఎన్నెన్నో విషయాలు చెప్తున్నట్టు అనిపిస్తుండగా...

గిరిధర్ నావైపు వచ్చి "సారు మీరు కథలు, కవితలు రాస్తుంటారు కదా, మా ఇంటి యజమాని చెప్పారు. సారు! నాకు కథలంటే చాలా ఇష్టం. మీ కథలు కూడా చదవాలనిపిస్తున్నది..."

నేను కిందికి వెళ్ళి నా కథలు ప్రచురించిన కొన్ని పత్రికలు తెచ్చి "నా కథలన్నీ చదవండి. పత్రికలు మాత్రం జాగ్రత్తగా తిరిగి ఇవ్వండి" అన్నాను.

ఇంతలో వాళ్ళ పాప బయటకు వచ్చింది. వాళ్ళ

## ఆత్మఘోష

నీతినిజాయితీలు అవినీతి సమాధుల పునాదులై
ప్రేమ అంగళ్ళు తెరుస్తుంటే
వయసుపెట్టిన తొందరో, ప్రేమించన నేరమో
ఆంక్షల చెలియల కట్టనుదాటి
మనసిచ్చానని భ్రామరంలా తిరిగిన వాడికి
మనసిస్తే మకరందం జుర్రుకుని మరో పువ్వును
చేరితే
ఎగిసిపడే ఆకలి అలల్ని ఆపాలని
తనువును ఎంగిలిపరచిన విస్తరిచేస్తే
కామానికి డబ్బును ముడివేసి విసరిన వారే
ఆ ప్రాణికి జీవం పోసిందెవరంటూ
కులటగ ముద్రవేసి నిలవేస్తుంటే
సమాజంలో చెదరిన మేఘాన్నై
ప్రేగుబంధాన్ని మొగ్గలో చిదిమేసిన నా నేరం
ఈ సమాజానిదా? ఆకలిదా?
తేల్చుకోలేని స్థితిలో నేరానికి తలొగ్గి
సాగిస్తున్నా జీవితాన్ని జీవశ్చవాన్నై
ఆత్మఘోషను తనువంతా నింపుకొని

దేవయజనం కృష్ణమాచార్యులు

నాన్న ఎత్తుకున్నాడు. నేను జామచెట్టువైపు వెళ్ళి అందు బాటులో వున్న కొమ్మల చివరవున్న జామపండ్లు రెండు తెంపి తెచ్చి వాళ్ళ పాపకు అందించాను.

మా సంభాషణల మధ్య అతడు తన ఆఫీసు విష యాలు కొన్ని చెప్పేశాడు. నేను అతనితో గతములో మా మీటర్ కాలిపోవడం... సంబంధిత సెక్షనాఫీసర్‌కు డబ్బు ఇవ్వడం... అతడు మోసం చేయడం... అతడు బదిలీ అయి వెళ్ళిపోవడం... కరెంటు బిల్లుతోపాటు మీటర్ రేటు చెల్లించడం... చెప్పేశాను.

''సారు ఆ సెక్షనాఫీసర్ జగదీశ్వర్ రామగుండం ట్రాన్స్‌ఫర్ అయిండు. అతని గునం మంచిది కాదు లెండి, అతనికి తాగుడు, పేకాట... ఇంకా చాలా చెడు అలవాట్లున్నాయి. భార్యాపిల్లలను పట్టించుకోడు... పెద్ద జీతగాడే అయినా లంచాలకుకక్కుర్తిపడుతాడు అయినా ఎక్కడ వేసిన గొంగలి అక్కడే అన్నట్టు... బ్యాంకు బ్యాలెన్సులేకపోగా అప్పులు కూడా చేశాడట. ఈ మధ్య అతనికి బ్లడ్ క్యాన్సర్ అని హైద్రాబాద్ హాస్పిటల్‌లో టెస్టులు చేయిస్తే తెలిసిందట. ఆయన భార్య తన నగలన్నీ అమ్మేసి ట్రీట్‌మెంటు చేయిస్తూ ఉందట''

అతనికి బ్లడ్ క్యాన్సర్ అని తెలియగానే అతని భార్యాపిల్లలు జ్ఞప్తికి వచ్చి వాళ్ళ భవిష్యత్తు ఏమిటి అని ఆలోచించడం మొదలుపెట్టాను. అతనికి ఆరోగ్యం నయమై... ముందు ముందు అతడు నైతిక విలువలతో తన అధికారాలను నిర్వహించాలని... భార్యాపిల్లలను బాగా చూసుకోవాలని... ఆ పిల్లలు వృద్ధిలోకి రావాలని కోరుకోసాగాను. అదే మాట అతనితో అన్నాను.

''నిజమే సారు! నేను కూడా భగవంతున్ని అలాగే కోరుకుంటున్నాను'' అన్నాడాయన.

నేను నింగిలో కదలిపోతున్న మబ్బులను చూస్తూ ఆలోచిస్తున్నాను.

''సారు! ముఖస్తుతి అనుకోకపోతే ఒకమాట చెప్తాను...''

నేను ప్రశ్నార్థకంగా ముఖం పెట్టాను.

''మీ కథల్లో మీరు ప్రవేశపెట్టిన హీరోలు ఎంతమంచి వాళ్ళో మీరు కూడా అంత మంచివారని నా అభి ప్రాయం... ఎందుకంటే మిమ్మల్ని మోసం చేసిన వ్యక్తి మీద మీరు కోపం ఏమాత్రం చూపించకుండా అతను ఆరోగ్యవంతుడు కావాలని... అతని భార్యాపిల్లలు సుఖసంతోషాలతో ఉండాలని కోరుకుంటున్నారు. మంచిని గురించి కథలు రాసేవాళ్ళు ఎందరో ఉండ వచ్చు. కాని మంచితనం ప్రకటిస్తూ, మంచితనంతో ప్రవర్తిస్తూ మంచిని పెంచే మనుషులు మాత్రం కొందరే ఉంటారు''

''మనం మహాత్ములం కాకపోయినా మనం మన మంచితనంతో బ్రతుకుతూ ఇతరులను బ్రతకనిస్తూ సౌజన్యం చూపిస్తే భూలోకమే స్వర్గలోకమవుతుంది.

❖ ❖ ❖

కొన్ని వారాల తర్వాత ఒక రోజు సాయంత్రం గిరిధర్ అన్నాడు ''సారు మీకొక బ్యాడ్ న్యూస్ చెప్తున్నాను. చెప్పమంటారా''

నేను ఏమిటన్నట్టు అతని ముఖంలోకి చూశాను.

''జగదీశ్వర్ సారు చనిపోయాడట. నేను సెలవుమీద నాలుగు రోజుల క్రితం మా ఊరికి వెళ్ళి ఈరోజే వచ్చాను. ఆఫీసుకు వెళ్ళగానే ఈ విషయం తెలిసింది''

నేను సంతాపసూచకంగా మౌనం వహించాను. ఇంతలో ''తాతయ్యా! కిందికి దిగిరండి. మనం చెస్ ఆడుకుందాం'' అంటూ నా పెద్ద మనుమడు పిలవ డంతో నేను కిందికి వెళ్ళిపోయాను.

రోజులు వారాలు కాలగర్భములో కలసిపోతు న్నాయి. ఆరోజు నేను బంగ్లాపైకి వెళ్ళిన వెంటనే గిరిధర్ నా దగ్గరకు వచ్చి అన్నాడు.

''సారు! జగదీశ్వర్ సారు భార్య భారతీదేవి గారు ఇల్లు అమ్మేసి ఇక్కడకు దగ్గరలోనే ఇల్లు కిరాయికి తీసుకొని ఉంటున్నారు. ఇల్లు అమ్మగా వచ్చిన డబ్బు అప్పులకే సరిపోయిందట. వాళ్ళ స్వంత ఊరిలో ఓ పెంకుటిల్లు, రెండెకరాల పొలం మాత్రం ఉన్నాయట. ఆమె ఏదైనా స్కూల్లో టీచర్‌గా పనిచేస్తూ పిల్లలను చది వించుకుంటూ ఇక్కడనే ఉంటారట...

మీరు విద్యాసంస్థలో పనిచేసిన వారు కదా! ప్రైవేటు విద్యాసంస్థల యజమానులు ఎవరైనా మీకు తెలిసి వుంటే ఆమెకు ఉద్యోగం వచ్చేలా ప్రయత్నం చేస్తారని ఈ విషయం మీ దృష్టికి తెస్తున్నాను. మరో విషయం. మా ఆఫీసు సిబ్బంది దాదాపు అందరం మా శక్తిమేరకు ఆర్థిక సహాయం చేయాలని నిర్ణయించుకున్నాము. ఈ నెల 25వ తేదీనాడే మీటింగ్ ఏర్పాటు చేసి సహాయ నిధి అందజేస్తాం. మరో నెలలో పెన్షన్ గ్రాట్యుటీ, పి.ఎఫ్ వగైరాలు అందుతాయనుకుంటాను...''

''నేను కూడా మీ మీటింగ్‌కు వచ్చి నా శక్తిమేరకు సహాయం అందించాలనుకుంటున్నాను. ఈ విషయమే మీ ఆఫీసర్‌కు తెలియజేయండి'' అన్నాను.

అతడు సరేనన్నట్టు తలూపాడు.

''వాళ్ళు ఉంటున్న ఇంటికి నన్ను ఆదివారం తోలుకపోతారా'' అన్నాను.

''సరే వెళ్దాం'' అన్నాడాయన.

అనుకున్నరోజున ఇద్దరం నా స్కూటీమీద వాళ్ళ ఇంటికి వెళ్ళాము.

గిరిధర్ ''చెల్లెమ్మా'' అని పిలువగానే భారతీదేవి లోపలి గదినుండి ముందు గదిలోకి వచ్చింది. నేను గొప్ప రచయితనని పరిచయం చేశాడు.

ఆమె రెండు చేతులెత్తి నమస్కరిస్తూ ''రచయితగా మీరు నాకు తెలుసు. నీ కథలు కొన్ని చదివాను. మీ బాలగేయాలు మా పిల్లలు చాలా చక్కగా అనేక సందర్భాలలో పాడుతూ ఉంటారు. అక్కడ కూర్చున్న పిల్లలను చూపిస్తూ వాడు మా అబ్బాయి శరత్ తొమ్మిదవ తరగతిలో స్కూల్ ఫస్టు వచ్చాడు. ఆమె కూతురు కావ్య ఏడవ తరగతి పూర్తయింది''

నేను ఆ పిల్లలను సంభాషణలోకి దించాను. పిల్లలు, తెలివికలవారే కాకుండా వినయవిధేయతలున్న వారు. వాళ్ళు నాకు బాగా నచ్చారు. ''నా పాటలు రెండు మూడింటిని పాడి వినిపిస్తారా'' అన్నాను.

వాళ్ళు పాడుతూ వుంటే, వసంత ఋతువులో అందమైన పూలతోటలో కోకిలలు పాడుతున్న అనుభూతి కలిగింది.

❖ ❖ ❖

ఆరోజు ఎలక్ట్రిసిటీ డిపార్టుమెంటువాళ్ళు, వాళ్ళ ఆఫీసు ప్రాంగణంలోనే సమావేశం ఏర్పాటు చేశారు. ఆ డిపార్టుమెంటు ఆఫీసర్ థర్మల్, జల, సోలార్, పవన విద్యుదుత్పత్తి గురించి, ఆయా ఉత్పత్తి కేంద్రాల సమాచారం, వినియోగం, పొదుపు చేయు విధానం, అందులో పనిచేస్తున్న ఉద్యోగుల సాధక బాధకాలు, వినియోగదారుల సహకారం మొదలగు విషయాలను శ్రోతలకు చక్కగా అర్థమయ్యే విధంగా ప్రసంగించారు. పరిశ్రమలు, వ్యవసాయం మొదలుకొని అన్ని రంగాలు విద్యుత్తును వినియోగించుకొని అభివృద్ధి చెందుతున్న విధానాన్ని వివరించి చెప్పారు.

ప్రభుత్వ ఉద్యోగులు నైతిక విలువలతో బాధ్యతతో పనిచేయాలని ప్రభుత్వానికి, ప్రజలకు జవాబుదారిగా ఉండాలని అతడు సాహితీవేత్తలను సహితం అలరించే విధంగా ఉపన్యసించారు.

''ఈ ఆఫీసులో పనిచేసిన జగదీశ్వర్‌గారు దురదృష్టవశాత్తు క్యాన్సర్ వ్యాధికి గురియై మరణించినందుకు మా ఆఫీసు తరపున మేమంతా విచారము వ్యక్తం చేస్తున్నాము. వారి సతీమణి శ్రీమతి భారతీదేవి గారికి ఈ ఆఫీసు ఉద్యోగస్థుల రెండు రోజుల జీతం అందించదలచాము. భారతీదేవి గారు వేదికమీదికి వచ్చి ఈ సహాయనిధిని అందుకోవలసిందిగా కోరుతున్నాము'' అని ప్రకటించగానే భారతీదేవి విచారవదనంతో వేదికపైకి వచ్చి సహాయనిధి అందుకున్నారు.

ఆఫీసర్ వెనువెంటనే ''ఈసారు రామకృష్ణ గారు ప్రముఖ కథారచయిత అని వేదికమీద అప్పటికే ముఖ్య అతిథిగా వచ్చికూర్చున్న నన్ను సభికులకు మరోసారి పరిచయంచేసి మళ్ళీ ప్రసంగించసాగారు.

రామకృష్ణగారు ప్రముఖ కథారచయిత, కథా రచయిత మాత్రమే కాదుమంచి కవి. బాలల గేయాలు కథలు ఎన్నో రచించి పత్రికల ద్వారా బాలబాలికల హృదయాలలో నిలిచిపోయి, ప్రముఖ బాలగేయనిర్మాతగా ప్రసిద్ధికెక్కారు.

బాలల కథల మామయ్యగా కీర్తిగడించారు. వీరికి ఈ మధ్యనే రాజహంస వారపత్రిక వారు నిర్వహించిన ఉగాది కథల పోటీలో ప్రథమ బహుమతి వచ్చింది. ఆ బహుమతి విలువ అయిదువేలు. రచన లలిత కళలలో ఉత్తమోత్తమ కళగా ప్రసిద్ధి పొందిన విషయం కళాకారులందరికీ తెలిసిన విషయమే. సృజనాత్మక శక్తి కలిగిన రామకృష్ణగారు మంచి కథ రాసి రాజహంస వారపత్రిక వారి ఉగాది కథల పోటీలో ప్రథమ బహుమతి పొందారు. అందుకు ఈ సభాపక్షంగా అతనికి నేను అభినందనలు తెలియజేస్తున్నాను.

మేము ఈ రోజు మా ఆఫీసు సిబ్బంది అందరం కలసి ఇచ్చిన డబ్బుకంటే రామకృష్ణగారు ఇస్తున్న ఈ డబ్బు మహోన్నతమైనదిగా నేను భావిస్తున్నాను. కళాకారుడు కావడం గొప్ప అదృష్టం. బహుమతులు పొందడం అంతకంటే గొప్ప అదృష్టం.

రామకృష్ణగారు గొప్ప రచయితమాత్రమే కాదు. గొప్ప మానవతావాది. ఆయన బహుమతి పొందిన ఆ కథకు ఆయన మనమరాలు కీర్తన గీసిన చిత్రమే ప్రచురించడం ఇక్కడ ప్రత్యేకంగా చెప్పుకోవలసిన అంశం. అంతేకాదు ఆయన ఇద్దరు మనుమల చేతులమీదుగా ఆ బహుమతి జగదీశ్వర్‌గారి అబ్బాయి శరత్‌బాబుకు అందజేస్తున్నారు.

శరత్‌బాబును, మా మనుమలను వేదికమీదికి పిలవడం, వాళ్ళు రావడం మా మనుమలు బహుమతి అందించడం, శరత బాబు స్వీకరించడం సభికుల హర్షధ్వానాలతో సభ ముగిసింది. ■